సంగారెడ్డి

నమస్తే తెలంగాణ

బుధవారం 12 మార్చి 2025
WEDNESDAY, MARCH 12, 2025




హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళ వారం జరిగిన బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశానికి హాజరై రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## జడ్పీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



మహిళా అధికారిని సన్మానిస్తున్న జడ్పీ సీఈవో జానకిరెడ్డి తదితరులు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 11 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ సీఈవో జానకిరెడ్డి మహిళా అధికారులు, ఉద్యోగులను సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. జడ్పీ ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్ స్వప్న, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యకాంత్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

### హత్నూరలో..

హత్నూర, మార్చి11: మండల కేంద్రమైన హత్నూర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, సిబ్బంది కేక్‌కట్ చేసి మహిళాశక్తిపై పాటలు పాడారు.



కేక్‌కట్‌చేస్తున్న మహిళా ఉద్యోగులు



మాట్లాడుతున్న నాబార్డు ప్రధాన జనరల్ మేనేజర్ ఉదయ్‌భాస్కర్

### జహీరాబాద్‌లో..

జహీరాబాద్, మార్చి 11: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు ప్రధాన జనరల్ మేనేజర్ ఉదయ్‌భాస్కర్ అన్నారు. జహీరాబాద్ మండలంలోని దిడ్గి గ్రామ శివారులోని డీడీఎస్-కేవీకే కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, డీడీఎస్ లీగర్‌సెల్ కమిటీ సభ్యురాలు స్వరూపమ్మ, నాబార్డు డీజీఎం స్వాతీ తివారీ, డీడీఎం కృష్ణతేజ, నిఖీల్‌రెడ్డి, డీడీఎస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దివ్య వెలుగురి, డీడీఎస్-కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ వరప్రసాద్, స్వామి, కైలాస్, రామేశ్, హేమలత, స్నేహలత, శైలజ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.




జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఫ్యామిలీ ఫ్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలితా కుమారి హాజరై మహిళా అధికారులను సన్మానించారు. **-జిన్నారం, మార్చి 11**

# తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

జిన్నారం, మార్చి 11 : పాఠశాలల అభివృద్ధిలో పరిశ్రమల సహకారం అభినందనీయమని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నాలుగు తరగతి గదుల నిర్మాణ పనులకు న్యూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులతో కలిసి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులను ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నాయకులు నరేశ్, మహేశ్, పల్నాటి భాస్కర్, కోటేష్ గౌడ్, శంకరయ్య, నరేందర్ గౌడ్, పాఠశాల హెచ్ఎం లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

# ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం



బీఆర్ఎస్ నేత రాజ్‌కుమార్‌కి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రామచంద్రాపురం, మార్చి 11 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కట్టమైసమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్‌కేఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు కాల్వగడ్డ రాజ్ కుమార్ రూ.5 లక్షలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్‌కి మంగళవారం ఆలయ ఆహ్వానపత్రికను అందజేశారు.

### గుమ్మడిదలలో..

గుమ్మడిదల, మార్చి 11 : జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ ఆలయానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,50,003 విరాళంగా అందజేశారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తనవంతు సహాయ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బోజిరెడ్డి, రాజేంద ర్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మంద రమేశ్, రాజు గౌడ్, నీలం రాము, బుక్క శ్రీకాంత్, ఫణి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శివాలయానికి విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి

# ఇబ్బందులకు చెక్

- రయ్.. రయ్ మంటూ వెళ్తున్న వాహనాలు
- హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు

జహీరాబాద్, మార్చి 11 : జహీరాబాద్-బీదర్ ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డు మార్గంలో రాకపోకలు సాగించే వాహనచోదకులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎట్టకేలకు తొలిగిపోయాయి. జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల పరిధిలోని గ్రామాల మీదుగా జహీరాబాద్-బీదర్ ప్రధాన రోడ్డు మార్గంలో గుంతలు పడి అధ్వానంగా మారిన రోడ్డుపై ప్రయాణాలు సాగించే వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈరోడ్డు దుస్థితిపై పలుమార్లు వార్త కథనాలు ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ. 5.60 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ రోడ్డు మార్గంలోని ఎనిమిది కిలో మీటర్ల దూరం అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. జహీరాబాద్ మండలంలోని కొత్తూరు గ్రామ శివారులోని నారింజవాగు, న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్ గ్రామ శివారులోని ముల్తానీబాబా దర్గా పరిధిలోని దెబ్బతిన్న రోడ్డు తవ్వకాలు చేపట్టి మరమ్మతులు చేపట్టారు. ఆయా గ్రామాల శివారులో కాంట్రాక్టర్ మరమ్మతు పనులు నెమ్మదిగా చేపట్టడంతో దుమ్ము, ధూళితో వాహనచోదుకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నెల 3న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'ఇష్టారాజ్యంగా మరమ్మతులు' అనే వార్త కథనం ప్రచురితమైంది. సంబంధిత జిల్లా అధికారులు స్పందించారు. ఈ రోడ్డు మార్గంలోని నారింజవాగు, గంగ్వార్ గ్రామ శివారులో దుమ్ము, ధూళి లేస్తున్న చోట్ల బీటీ మరమ్మతు పనులను చేయించారు. మరమ్మతులు చేపట్టడంతో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి వాహనాలు రయ్..రయ్ మంటూ సాగిపోతుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



జహీరాబాద్ మండలంలోని నారింజవాగు సమీపంలో మరమ్మతులు చేపట్టిన బీటీ రోడ్డు

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలి

రాయికోడ్, మార్చి 11 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఉన్న రైతు వేదికలో రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి పంటకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు మేరకు రసాయనక ఎరువులను వాడలన్నారు. సమావేశంలో రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసా య సంచాలకులు సత్యనారాయణ, ఏవోలు సారికరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజలి, శాస్త్రవేత్తలు రాహూల్, విజయ్ కుమార్, విజయ లక్ష్మి, తబుస్సుం, సిబ్బంది, రైతులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్

# రైతులతో విద్యుత్ అధికారుల ముఖాముఖి

కొండాపూర్, మార్చి 11 : కొండాపూర్ మండల పరిధిలోని తేర్పోల్‌లో విద్యుత్ అధికారులు మంగళవారం రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరాపై రైతులతో ముఖాముఖిగా చర్చించి విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. వ్యవపాయ పంటలకు కరెంటు విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా అందుతుందా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. వ్యవసాయ పంటలకు ఎటాంటి ఇబ్బందు లేకుండా త్రీఫేస్ కరెంట్‌ను అందిస్తామన్నారు. డైరెక్టర్ నందకుమార్, ఎస్ఈ శ్రీనాథ్, డీఈ సురేందర్‌రెడ్డి, ఏడీ ఈ వీరారెడ్డి, ఏఈ సిద్దిరాజ్ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడతున్న విద్యుత్ అధికారులు

# సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు

జహీరాబాద్, మార్చి 11 : జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సీసీ రోడ్లు, మురికికాల్వ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 4.19 కోట్ల నిధులు మంజూరైనట్లు సంబంధిత శాఖాధికారులు తెలిపారు. ఈ పథకం కింద సీసీ రోడ్లు, మురికికాల్వల నిర్మాణానికి జహీరాబాద్ మండలంలోని బూచినెల్లికి రూ.25 లక్షలు, హుగ్గెల్లికి రూ. 20 లక్షలు, లక్షలు, సత్వార్‌కు రూ.14 లక్షలు, బూర్దిపాడ్, అర్జున్‌నాయక్ తాండ, దిడ్గికి, అనేగుంట గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, కోత్తూర్(బి)కి రూ. 5 లక్షలు, మండల కేంద్రమైన మొగుడంపల్లికి రూ. 30 లక్షలు, ధనసిరికి రూ. 8 లక్షలు, గుడిపల్లి, హరిచందర్‌నాయక్ తండా, ఇప్పెపల్లి, ఖాంజామాన్‌పూర్, గోడిగార్‌పల్లి, పర్వాతపూర్, అసద్‌గంజ్, సజ్జారావుపేట తండా, మాడ్గి, ఇప్పెపల్లి, విఠునాయక్ తండా, గోపాన్‌పల్లి, జాడీమాల్కాపూర్‌లకు రూ. 5 లక్షల చొప్పున, మందగూడిబిడి తండాకు రూ.3 లక్షలు, ఔరంగ్‌నగర్‌కు రూ.4లక్షలు, న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంటలకు రూ. 20 లక్షలు, రేజింతల్‌కు రూ.20 లక్షలు, చాల్కి, న్యాల్‌కల్‌లకు రూ. 10 లక్షల చొప్పున, గుంజోట్టి, ఖలీల్‌పూర్, మిర్జాపూర్(బి), రాజోలా, రాంతీర్థం, మిర్జాపూర్ (ఎన్), ఆత్నూర్, చీకుర్తి, రాఘవపూర్ గ్రామాలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరైయ్యాయి. ఝరాసంగం మండలంలోని మేదపల్లి, కోల్లూర్, కంబాలపల్లి, గుంతమార్పల్లి, కక్కర్‌వాడ, ఈదులపల్లి, బోరేగావ్, కూడేసంగం, వనంపల్లి, ఝరాసంగం గ్రామాలకు రూ. 5 లక్షల చొప్పున, కోహీర్ మండలంలోని దిగ్వాల్‌కు రూ.10 లక్షలు, బీలాల్‌పూర్, చింతల్‌ఘట్, మాచిరెడ్డిపల్లి, పీచెరాగాడి, సిద్దాపూర్ తాండ, సజ్జాపూర్ గ్రామాలకు రూ. 5 లక్షలచొప్పున నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

# ఈపీఎఫ్‌వో పెన్షనర్లు జీవిత ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి

పటాన్‌చెరు, మార్చి 11 : ఈపీఎఫ్‌వో పెన్షనర్లు ప్రతి ఏడాది జీవిత ధ్రువీకరణ పత్రం అందజేయాల్సి ఉంటుందని రీజనల్ పీఎఫ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ కోరారు. మంగళవారం పటాన్‌చెరు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ కార్యాలయం నుంచి రీజనల్ పీఎఫ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ ఒక ప్రకటనలో జీవిత ధ్రువీకరణ పత్రాలపై వివరాలు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లోనే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు కేంద్రం ఫేస్ అథెంటిఫికేషన్ టెక్నాలజీని తీసుకువచ్చిందన్నారు. దీని ద్వారా తాము ఉన్న ప్రాంతం నుంచే లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చన్నారు.

# బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన

నారాయణఖేడ్, మార్చి 11 : నారాయణఖేడ్ గిరిజన గురుకుల విద్యాలయంలో మంగళవారం మహిళ శిశు సంక్షేమశాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బేటీ బచావో, బేటీ పడావో, లింగ వివక్షత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం అధికారి నర్సింహులు మాట్లాడుతూ బాలల హక్కులు, బాధ్యతలు, విద్యహక్కు చట్టం అమలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ క్రైమ్ నేరాలు, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. స్కోప్ సంస్థ కౌన్సిలర్ సవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

జహీరాబాద్, మార్చి 11 : జహీరాబాద్ మార్కెట్ మరింత అభివృద్ధి చేసేందుకు చేసేందుకు శాయశక్తులు కృషిచేస్తానని జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచరణ్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏడాది పాలన పూర్తి చేసినందుకు కేక్‌కట్ చేశారు. మార్కెట్ కమిటీ అవరణలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు నరేశ్ గౌడ్, శేఖర్, వంశీరాజ్, శంకర్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచరణ్

# జిల్లాలో 192 ఎల్ఆర్ఎస్ చెల్లింపులు

## కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి11 : లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తిస్థాయి ఫీజు చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పష్టం చేశారు. మంగళవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మునిపాలిటీల పరిధిలో 76 మంది, గ్రామీణ ప్రాంతాల్లో 116 ఎల్ఆర్ఎస్ చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు, లేఅవుట్లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్ఆర్ఎస్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. రాయితీ సద్వినియోగం చేసుకునేలా చైతన్యపర్చాలన్నారు. దరఖాస్తుదారులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సాయం అందించాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్ల లేఅవుట్లు, స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలన్నారు. ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

# డంపింగ్‌యార్డుపై ఉమ్మడి పోరుకు సిద్ధం



దీక్షలో పాల్గొన్న పూర్వ విద్యార్థులకు సంఘీభావం తెలుపుతున్న రైతు, మహిళా జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మార్చి 11 : ప్యారానగర్ డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా ఇక ఉమ్మడి పోరుకు సిద్ధమని రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతో జీహెచ్ఎంసీచే రాంకీ చేపట్టిన డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని మంగళవారం గుమ్మడిదలలో 2000-2001ఏడాది పదో తరగతి పూర్వవిద్యార్థులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. దీనికి రైతు, మహిళా జేఏసీ నాయకులు సంఘీభావం తెలిపారు. నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో గ్రామస్తులు కొనసాగిస్తున్న రిలే నిరహారదీక్షలు 35వ రోజుకు చేరుకున్నాయి. నల్లవల్లిలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షకు గుమ్మడిదల జేఏసీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి రూ.20 వేలు విరాళం అందజేశారు. గుమ్మడిదల రిలే నిరహారదీక్షలు కొనసాగడానికి ఆర్యవైశ్య సంఘం రూ.10 వేలు విరాళం అందజేశారు. రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాజీజడ్పీటీసీ కుమార్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డి, పోచుగారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలి

రామచంద్రాపురం/గుమ్మడిదల, మార్చి 11 : నల్లవల్లి, ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ రాజయ్య అన్నారు. మంగళవారం ఆర్సీపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. పీసీబీ ద్వారా డంప్ యార్డు ఏర్పాటు సిఫారసును వెంటనే రద్దు చేయాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రాంరెడ్డి, రాములు, వేంకటేశ్వరరావు, సురే శ్, రమణయ్య, వీరస్వామి జయరామ్, నరేందర్ తదితరులు ఉన్నారు.



పీసీబీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రాజయ్య తదితరులు

## ఎన్కెపల్లి గ్రామ శివారులో డంపింగ్‌యార్డును తొలిగించాలి

సదాశివపేట, మార్చి 11 : మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ శివారులో గల డంపింగ్‌యార్డును తొలిగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం డంపింగ్ యార్డు వద్ద ఎన్కెపల్లి గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఉమాకు వినతి పత్రం అందజేశారు. డంపింగ్‌యార్డు వల్ల దుర్వాసన వెదజల్లుతుందని, రోగాలబారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా డంపింగ్‌యార్డులు మంటలు చెలరేగుతున్నాయని, డంపింగ్‌యార్డు నుంచి విడులయ్యే కలుషిత పొగ గ్రామాన్ని కమ్మేస్తుందన్నారు. దీంతో గ్రామస్తులు రోగాలబారిన పడుతున్నారని, వెంటనే డంపింగ్‌యార్డును తొలిగించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



కమిషనర్ ఉమాకు వినతి పత్రం అందజేస్తున్న ఎన్కెపల్లి గ్రామస్తులు

# డ్రైనేజీ సమస్యపై కమిషనర్ ఆరా

జిన్నారం, మార్చి 11 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యకు సంబంధించి శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గండిగూడెం రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని, అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి కుప్పలు తీస్తున్న ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుధ్య సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా వాటర్‌సంపు

## తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

హత్నూర, మార్చి11 : ప్రజల దాహార్తిని తీర్చడం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన వాటర్‌సంపు నేడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఎదురుచూపులు చూస్తుంది. మంచి నీటి సమస్యను తీర్చడానికి వాటర్‌సంపు నిర్మించి రెండేండ్లు గడుస్తున్నా అందులోని నీటిని ఎత్తిపోయడానికి విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. హత్నూర మండలం సిరిపురతోపాటు ఐదు గిరిజన తండాలకు మిషన్ భగీరథ నీటిని అందించేందుకు వీలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిపుర గ్రామ శివారులో వాటర్‌సంపు నిర్మించింది. వాటర్‌సంపులో మిషన్ భగీరథ నీటిని వదిలి తిరిగి నీటిని బయటకు ఎత్తిపోసేందుకు మోటర్ బిగించాల్సిఉండగా విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదు. దీంతో నీటి సరఫరాశాఖ అధికారులు అందులో మోటర్ బిగించలేదు. పలుమార్లు వాటర్ సంపు వద్ద విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను కోరినప్పటికీ స్పందించడంలేదని ఆయాగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేస్తే నీటిసరఫరాశాఖ అధికారులు అందులో మోటర్ బిగించి తాగునీటిని సరఫరాచేసే వీలుంటుందని స్థానికలు కోరుతున్నారు.



సిరిపుర గ్రామశివారులో నిరుపయోగంగా వాటర్‌సంపు

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 11 : ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం తారా ప్రభుత్వ కళాశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, కళాశాల ఏవో కామరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్పీకి శుభాకాంక్షలు

సంగారెడ్డి, మార్చి 11 : జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్పీ పరితోష్ పంకజ్‌ను హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అఖిల్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు యంత్రాంగాన్ని మెరుగుపర్చాలని ఎస్పీని కోరారు.

# పేదలకు రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

జహీరాబాద్, మార్చి 11 : జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డులో నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. మంగళవారం రంజాన్ పండుగ పర్వదినోత్సవంలో భాగంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న నిరుపేదలకు అహాల్ ఇన్‌ఫ్రా గ్లోబల్ డెవలప్‌మెంట్ నిర్వాహకులు సయ్యద్ వాజీద్ హక్కానీ ఆధ్వర్యంలో తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# బొమ్మారెడ్డిగూడెం అధికారికి రివార్డు



సీఐ గోపాల్‌కు రివార్డును అందజేస్తున్న ఎక్సైజ్ డైరెక్టర్ జనరల్ కమల్‌హసన్‌రెడ్డి

చౌటకూర్, మార్చి 11 : మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు చెందిన ఎక్సైజ్ అధికారి జదావత్ గోపాల్‌కు రివార్డును అందుకున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ జనరల్ బీవీ కమల్‌హసన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో రివార్డు అందజేశారు. డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ ఖురేషి, ఎస్ఈ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# 31తేదీ లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలి

హత్నూర, మార్చి 11 : ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు ఈనెల 31లోపు ఫీజు చెల్లించాలని హత్నూర తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ తెలిపారు. మంగళవారం హత్నూర తహసీల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం సబ్సిడీ కల్పిస్తుందని దరఖాస్తు చేసుకున్నవారు నిర్ణీత గడువులోపు ఫీజు చెల్లించాలన్నారు. వివరాల కోసం జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయడంతో పాటు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

# పరీక్షలు ధైర్యంగా రాయాలి

రామచంద్రాపురం, మార్చి 11: పదో తరగతి పరీక్షలను ధైర్యంగా రాయాలని బీహెచ్ఈఎల్ జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుచరిత అన్నారు. మంగళవారం పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి విద్యార్థుల పరిస్థితిని పరిశీలించారు. పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు పలు మెళకువలను విద్యార్థులకు సూచించారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలను రాయాలని సూచించారు. ఉపాధ్యాయురాలు లావణ్య రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా టీచర్స్ డే..

నాగల్‌గిద్ద మండల పరిధిలో ని ప్రాథమిక పాఠశాల గంగారాం తండాలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హిరామన్, రవీందర్‌రావు, ఉన్నారు. **-నాగల్‌గిద్ద, మార్చి 11**

